

పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శిరీష బాబురావు

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఈ మేరకు బాలాజీ ఎన్‌క్లేవ్‌లో రూ.20లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ లైన్ పనులను శనివారం ఆమె ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ధనలక్ష్మీ, స్వప్న, సతీష్‌రెడ్డి, నాగేశ్వరరావు, మోజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



డీసీ ఇస్లావత్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

వీధి దీపాలకు మరమ్మతులు చేయండి

అల్లాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని కార్పొరేటర్ సబీహా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆమె మూసాపేట సర్కిల్ డీసీ ఇస్లావత్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. డివిజన్‌లోని పలు కాలనీలలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు అంధకారంఅలముకుంటుందని, నైట్ డ్యూటీలకు వెళ్లే ఉద్యోగులు, ప్రత్యేకించి మహిళా ఉద్యోగులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా తిరగాలంటే భయపడే పరిస్థితి నెలకొందని, అధికారులు వెంటనే వీధి దీపాలను పునరుద్ధరించాలని సబీహా బేగం కోరారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

కూకట్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ శ్మశానవాటికలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో రూ.50 లక్షలతో జరుగుతున్న శ్మశానవాటిక సుందరీకరణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎడ్ల సదానంద్, ఎడ్ల ప్రభాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 43, వంకాయ 35, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 40, కాకరకాయ 50, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 57, గోబి పువ్వు 30, దొండకాయ 45, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 65, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీసత్యసాయి సేవా సంస్థలు, భాగ్యనగర్ సమితి సభ్యులు

ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రగతినగర్ భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మెయిన్ గేటు వద్ద ఉన్న గణేష్ ఆలయ ప్రాంగణంలో 16 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. భాగ్యనగర్ సమితి సభ్యులు సమిష్టిగా ఈ ఏడాది ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ వాసుదేవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సమితి సమన్వయకర్తలు, సేవాదల్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతత

మియాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గూగుల్ నుంచి ఎంతో సమాచారం పొందగలిగే అవకాశం ఉన్నా లైబ్రరీకి వెళ్లి పుస్తకం చదివితే మానసిక ప్రశాంతత కలుగుతుందని మనసు ఫౌండేషన్ సభ్యుడు డాక్టర్ మన్నం వెంకట రాయుడు అన్నారు. కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరావు (సీఆర్) ఫౌండేషన్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి రీసెర్చ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పిల్లల లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం లైబ్రరీలకు అంత ప్రాధాన్యం లేకపోయినా, గతంలో లైబ్రరీలే మనుషుల విశ్రాంతి స్థలం, జ్ఞాన కేంద్రాలుగా ఉండేవన్నారు. భగత్ సింగ్ లాంటి మహానుభావులే కాకుండా నేటితరం వ్యక్తుల నుంచి కూడా బాలబాలికలు ప్రేరణ పొందేందుకు డిజిటల్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తాము మూడు కోట్లకు పైగా పుస్తకాలను డిజిటలైజ్ చేశామన్నారు. డాక్టర్ వాసిరెడ్డి రమేశ్ బాబు మాట్లాడుతూ.. నేటి కాలంలో లైబ్రరీల సంఖ్య తగ్గిపోయినా, పిల్లల్లో చదువు అలవాటును పెంపొందించడానికి ప్రత్యేక లైబ్రరీ అవసరమని చెప్పారు. చదవడంతో పిల్లల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.





ఇలా చేస్తే ఎలా?

- నాలుగు నెలల క్రితం రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు
- గుంతలతో అధ్వానంగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చందానగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నుంచి మైహోం వైపు వెళ్లే రహదారి పనులను నాలుగు నెలల క్రితం ప్రారంభించారు. కొంత వరకు పనులు చేశారు. అయితే ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ముందు నుంచి మీ సేవ వరకు గల రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిలో ట్రాఫిక్ రద్దీ ఉన్నప్పుడు వాహనాలను ఈ రోడ్డులోకి మళ్లిస్తుంటారు. అయితే ఈ రోడ్డును తవ్వి వదిలేయడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో అధ్వానంగా మారిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు నిర్మాణం కోసం నాలుగు నెలల క్రితం తవ్వకాలు జరిపారు. పనులు పూర్తి చేయకపోవడంతో రోడ్డు గుంతలమయంగా మారింది. కాలినడకన వెళ్లే వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- రామస్వామియాదవ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

బైక్ అదుపుతప్పి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు తీవ్ర గాయాలు

- చికిత్స పొందుతూ మృతి



తేజేంద్ర ఫణికుమార్ (ఫైల్)

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలపాలైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని నరసాపూర్‌కు చెందిన వెంకట సత్యనారాయణ కుమారుడు తేజేంద్ర ఫణికుమార్(26) కొండాపూర్‌లోని ఆనంద్‌నగర్ కాలనీలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా, శనివారం తేజేంద్ర తన స్నేహితుడు జానకిరామ్‌తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూకి వచ్చి తిరిగి కొండాపూర్ వెళ్తుండగా బైక్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న తేజేంద్ర ఫణికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా జానకిరామ్ కాలికి గాయమైంది. వారిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా తేజేంద్ర చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



షటిల్ కోర్టును ప్రారంభించిన అనంతరం క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని హైటెన్షన్ రోడ్డులో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావుతో కలిసి షటిల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు తమకోసం కొంత సమయం కేటాయించుకోవాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో క్రీడలు ఆడటం అలవాటు చేసుకోవాలన్నారు. షటిల్, క్రికెట్ వంటి నచ్చిన ఆటలు ఆడుతుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, షటిల్ కోర్టు నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

మాదాపూర్ డివిజన్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. హైటెక్‌సిటీ అర్ధనారీశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న సాయిజ్యోతి దగ్గర నేడు ఉదయం 9గంటలకు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నారని, బీఆర్‌ఎస్ శ్రేణులు హాజరుకావాలని కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాలమూరు కార్మికులకు అండగా ఉండాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పాలమూరు వలస కార్మికులకు ఉద్యోగులకు పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అండగా ఉండి ఆదుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సభ్యత్వ నమోదు పోస్టర్, వాహన స్టిక్కర్స్‌ను ఆయన శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. పట్నంలో నివాసం ఉంటున్న పాలమూరు బిడ్డలు, కార్మికులు, ఉద్యోగులకు అండగా ఉండాలన్నారు. పాలమూరు కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు, సంక్షేమ ఫలాలు అందేలా సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, వ్యవస్థాపక సభ్యులు బండి బంగారయ్య, శ్రీరాములు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామి మహాపడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ సిద్ధి వినాయక భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు అయ్యప్ప మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి కోదండ రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. గురుస్వాములు కల్యాణ్ వర్మ, శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పూజ అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి 55మందికి రూ.55,06,380 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పెద్దన్నలా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం పేదల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, మారేళ్ల శ్రీనివాస్, శివరాజుగౌడ్, మోజేష్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్‌రాజు, గోపాల్, లింగం, సత్యనారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

బోరబండ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

అల్లాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కల్గిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు..

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం: 12:01&&

సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++

రాత్రి: 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++

అర్ధరాత్రి: 00:17

ఫలక్‌నుమా వైపు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలక్‌పేట)..

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి: 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్ వైపు(వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)..

ఉదయం: 07:20, 08:15, 10:05

సాయంత్రం: 16:20++&&, 17:30, 19:10

రాత్రి: 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి)..

ఉదయం: 10:26

సాయంత్రం: 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)..

సాయంత్రం: 17:36

విద్యార్థులకు విలువలు నేర్పేది గురువులే

మంత్రి పొన్నం ప్రభాకర్

రాయదుర్గం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఎడ్యుకేటర్స్ ది ఆర్కిటెక్చర్స్ ఆఫ్ ఫ్యూచర్ జనరేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విలువలను నిర్మించడంలో, మానసిక బలాన్ని పెంపొందించడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో సహకారం అభినందనీయమన్నారు. బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతియుతమైన వ్యక్తులను తీర్చిదిద్దేది గురువులేనన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు



రాజీవ్ గృహకల్పలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

రాజీవ్ గృహకల్పలో కార్డన్ సెర్చ్

చందానగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యువత పెడదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మాదాపూర్ డీసీపీ రితిరాజ్ అన్నారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో 260 మంది పోలీసులు పాల్గొని గృహకల్పలోని ప్రతీ ఇంటికి వెళ్లి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి డాక్యుమెంట్స్ లేని 51 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, 635 లిక్కర్ బాటిల్స్, 120 విదేశీ సిగరెట్ బాక్స్‌లు లభించాయి. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్‌షిప్‌లో ఉన్న జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. కాలనీలో పెట్రోలింగ్‌ను పెంచాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని వార్డు మెంబర్ శ్రీకళ డీసీపీని కోరారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. యువత దురలవాట్లకు బానిసలైతే తమ కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. యువతతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సెలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్,సీఐలు సుంకరి విజయ్, శివప్రసాద్, గణేష్, జగన్నాథం, కాలనీవాసులు పాల్గొన్నారు.



సేకరించిన వస్తువులు, దుస్తులు

గేటెడ్ కమ్యూనిటీలో దుస్తులు, వస్తువుల సేకరణ

గచ్చిబౌలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాల్లో వాడిన వస్తువులను సేకరించి పేద పిల్లలకు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీ పారిశుధ్య అధికారులు, సిబ్బంది నల్లగండ్లలోని అపర్ణ జెనిత్ సంక్షేమ సంఘం సహకారంతో వస్తువులను సేకరించారు. తమకు అవసరం లేకుండా ఇళ్లలో ఉన్న వస్తువులు, దుస్తులు, బొమ్మలు ఉంటే స్వచ్ఛందంగా అందజేయాలని కోరడంతో మంచి స్పందన వచ్చిందని సంక్షేమ సంఘం సభ్యులు చెప్పారు. ఇలా చేయడం వల్ల ఇళ్లలో పనికి రాని వస్తువులు ఉండవని, పేద పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీహెచ్‌ఎంసీ సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామన్నారు. ప్రజలు సహకారం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బంది, సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సేకరించిన వస్తువులు, దుస్తులు

గేటెడ్ కమ్యూనిటీలో దుస్తులు, వస్తువుల సేకరణ

గచ్చిబౌలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాల్లో వాడిన వస్తువులను సేకరించి పేద పిల్లలకు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పారిశుధ్య అధికారులు, సిబ్బంది నల్లగండ్లలోని అపర్ణ జెనిత్ సంక్షేమ సంఘం సహకారంతో వస్తువులను సేకరించారు. తమకు అవసరం లేకుండా ఇళ్లలో ఉన్న వస్తువులు, దుస్తులు, బొమ్మలు ఉంటే స్వచ్ఛందంగా అందజేయాలని కోరడంతో మంచి స్పందన వచ్చిందని సంక్షేమ సంఘం సభ్యులు చెప్పారు. ఇలా చేయడం వల్ల ఇళ్లలో పనికి రాని వస్తువులు ఉండవని, పేద పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీహెచ్ఎంసీ సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామన్నారు. ప్రజలు సహకారం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది., సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు రగ్గులు అందజేస్తున్న జంగయ్యగౌడ్

పారిశుధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ

గచ్చిబౌలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ రక్షపు జంగయ్యగౌడ్ తన సొంత నిధులతో డివిజన్ పారిశుధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ చేశారు. చలికాలంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చలిని తట్టుకునేందుకు రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు. శనివారం కొండాపూర్ డివిజన్ కార్యాలయ ఆవరణలో కార్మికులకు వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీసత్యసాయి సేవా సంస్థలు, భాగ్యనగర్ సమితి సభ్యులు

ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రగతినగర్ భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మెయిన్ గేటు వద్ద ఉన్న గణేష్ ఆలయ ప్రాంగణంలో 16 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. భాగ్యనగర్ సమితి సభ్యులు సమిష్టిగా ఈ ఏడాది ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ వాసుదేవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సమితి సమన్వయకర్తలు, సేవాదల్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



రాజీవ్ గృహకల్పలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

రాజీవ్ గృహకల్పలో కార్డన్ సెర్చ్

చందానగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యువత పెడదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మాదాపూర్ డీసీపీ రితిరాజ్ అన్నారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో 260 మంది పోలీసులు పాల్గొని గృహకల్పలోని ప్రతీ ఇంటికి వెళ్లి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి డాక్యుమెంట్స్ లేని 51 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, 635 లిక్కర్ బాటిల్స్, 120 విదేశీ సిగరెట్ బాక్స్‌లు లభించాయి. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్‌షిప్‌లో ఉన్న జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. కాలనీలో పెట్రోలింగ్‌ను పెంచాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని వార్డు మెంబర్ శ్రీకళ డీసీపీని కోరారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. యువత దురాలవాట్లకు బానిసలైతే తమ కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. యువతతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సెలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఉదయ్‌రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్,సీఐలు సుంకరి విజయ్, శివప్రసాద్, గణేష్, జగన్నాథం, కాలనీవాసులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణకు 'సురక్ష కవచ్'



జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ పర్యవేక్షణలో, ఎస్‌సీఎస్‌సీ ఆధ్వర్యంలో పిల్లల రక్షణ కోసం సురక్ష కవచ్ పేరుతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాంతంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)





ఇలా చేస్తే ఎలా?

- నాలుగు నెలల క్రితం రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు
- గుంతలతో అధ్వానంగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చందానగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నుంచి షైహోం వైపు వెళ్లే రహదారి పనులను నాలుగు నెలల క్రితం ప్రారంభించారు. కొంత వరకు పనులు చేశారు. అయితే ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ముందు నుంచి మీ సేవ వరకు గల రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిలో ట్రాఫిక్ రద్దీ ఉన్నప్పుడు వాహనాలను ఈ రోడ్డులోకి మళ్లిస్తుంటారు. అయితే ఈ రోడ్డును తవ్వి వదిలేయడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో అధ్వానంగా మారిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు నిర్మాణం కోసం నాలుగు నెలల క్రితం తవ్వకాలు జరిపారు. పనులు పూర్తి చేయకపోవడంతో రోడ్డు గుంతల మయంగా మారింది. కాలినడకన వెళ్లే వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- రామస్వామియాదవ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి



తేజేంద్ర (ఫైల్)

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలపాలైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని నరసాపూర్‌కు చెందిన వెంకట సత్యనారాయణ కుమారుడు తేజేంద్ర ఫణికుమార్(26) కొండాపూర్‌లోని ఆనంద్‌నగర్ కాలనీలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా, శనివారం తేజేంద్ర తన స్నేహితుడు జానకిరామ్‌తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూకి వచ్చి తిరిగి కొండాపూర్ వెళ్తుండగా బైక్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న తేజేంద్ర ఫణికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా జానకిరామ్ కాలికి గాయమైంది. వారిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా తేజేంద్ర చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

విద్యార్థులకు విలువలు నేర్పేది గురువులే

- మంత్రి పొన్నం ప్రభాకర్

రాయదుర్గం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఎడ్యుకేటర్స్ ది ఆర్కిటెక్చర్స్ ఆఫ్ ఫ్యూచర్ జనరేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విలువలను నిర్మించడంలో, మానసిక బలాన్ని పెంపొందించడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో సహకారం అభినందనీయమన్నారు. బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతియుతమైన వ్యక్తులను తీర్చిదిద్దేది గురువులేనన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాలమూరు కార్మికులకు అండగా ఉండాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పాలమూరు వలస కార్మికులకు ఉద్యోగులకు పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అండగా ఉండి ఆదుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సభ్యత్వ నమోదు పోస్టర్, వాహన స్టిక్కర్స్‌ను ఆయన శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. పట్నంలో నివాసం ఉంటున్న పాలమూరు బిడ్డలు, కార్మికులు, ఉద్యోగులకు అండగా ఉండాలన్నారు. పాలమూరు కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు, సంక్షేమ ఫలాలు అందేలా సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, వ్యవస్థాపక సభ్యులు బండి బంగారయ్య, శ్రీరాములు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి 55మందికి రూ.55,06,380 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పెద్దన్నలా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం పేదల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, మారేళ్ల శ్రీనివాస్, శివరాజుగౌడ్, మోజేష్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్‌రాజు, గోపాల్, లింగం, సత్యనారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు

ఆకట్టుకుంటున్న చిత్రాలు



జాతీయ అవార్డు గ్రహీత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.శ్రీకాంత్ రెడ్డి రూపొందించిన టెర్రకోట, ఫైబర్ గ్లాస్, త్రీడీ, రిలీఫ్ శిల్పాల ప్రదర్శన శనివారం మాదాపూర్‌లోని ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభమైంది. సోలో ప్రదర్శనను పలువురు కళాకారులు తిలకించారు.

- హైటెక్‌సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి)

పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతత

- మనసు ఫౌండేషన్ సభ్యుడు వెంకట రాయుడు
- సీఆర్ ఫౌండేషన్‌లో పిల్లల లైబ్రరీ ప్రారంభం

మియాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గూగుల్ నుంచి ఎంతో సమాచారం పొందగలిగే అవకాశం ఉన్నా లైబ్రరీకి వెళ్లి పుస్తకం చదివితే మానసిక ప్రశాంతత కలుగుతుందని మనసు ఫౌండేషన్ సభ్యుడు డాక్టర్ మన్నం వెంకట రాయుడు అన్నారు. కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరావు (సీఆర్) ఫౌండేషన్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి రీసెర్చ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పిల్లల లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం లైబ్రరీలకు అంత ప్రాధాన్యం లేకపోయినా, గతంలో లైబ్రరీలే మనుషుల విశ్రాంతి స్థలం, జ్ఞాన కేంద్రాలుగా ఉండేవన్నారు. భగత్ సింగ్ లాంటి మహానుభావులే కాకుండా నేటితరం వ్యక్తుల నుంచి కూడా బాలబాలికలు ప్రేరణ పొందేందుకు డిజిటల్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తాము మూడు కోట్లకు పైగా పుస్తకాలను డిజిటలైజ్ చేశామన్నారు. డాక్టర్ వాసిరెడ్డి రమేశ్ బాబు మాట్లాడుతూ.. నేటి కాలంలో లైబ్రరీల సంఖ్య తగ్గిపోయినా, పిల్లల్లో చదువు అలవాటును పెంపొందించడానికి ప్రత్యేక లైబ్రరీ అవసరమని చెప్పారు. చదవడంతో పిల్లల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ముప్పాళ్ల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. సీఆర్ ఫౌండేషన్‌ను ఏపీలోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, ఎన్ఆర్ఆర్‌సీ కన్వీనర్ కె.అజయ్‌కుమార్, డైరెక్టర్ డాక్టర్ టి.సురేష్ బాబు పాల్గొన్నారు.



పిల్లల లైబ్రరీని ప్రారంభిస్తున్న మన్నం వెంకటనాయుడు



డీసీ ఇస్లావత్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

వీధి దీపాలకు మరమ్మతులు చేయండి

అల్లాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని కార్పొరేటర్ సబీహ బేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆమె మూసాపేట సర్కిల్ డీసీ ఇస్లావత్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. డివిజన్‌లోని పలు కాలనీలలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు అంధకారంఅలముకుంటుందని, నైట్ డ్యూటీలకు వెళ్లే ఉద్యోగులు, ప్రత్యేకించి మహిళా ఉద్యోగులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా తిరగాలంటే భయపడే పరిస్థితి నెలకొందని, అధికారులు వెంటనే వీధి దీపాలను పునరుద్ధరించాలని సబీహ బేగం కోరారు.

నేడు అయ్యప్పస్వామి మహాపడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ సిద్ధి వినాయక భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు అయ్యప్ప మహా పడిపూజ నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి కోదండ రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. గురుస్వాములు కల్యాణ్ వర్మ, శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పూజ అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 43, వంకాయ 35, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 40, కాకరకాయ 50, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 57, గోబి పువ్వు 30, దొండకాయ 45, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 65, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 40, ఉల్లి పొరక 45, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింత పండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసుల విధులకు ఆటంకం

- నలుగురు న్యాయవాదులపై కేసు

బంజారాహిల్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో శ్వాస పరీక్షకు సహకరించకపోగా పోలీసులను బెదిరించి విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన నలుగురు న్యాయవాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కె.రఘురాంరెడ్డి ఈనెల 21న జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.10లో సిబ్బందితో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అదే దారిలో వెళ్తున్న స్కార్పియో వాహనాన్ని కానిస్టేబుళ్లు సాయికుమార్, దానయ్య, కిషోర్‌రాజు ఆపి డ్రైవింగ్ సీటులో ఉన్న విద్యాసాగర్‌కు శ్వాస పరీక్ష చేసేందుకు సిద్ధమయ్యారు. విద్యాసాగర్‌తో పాటు కారులో ఉన్న హేమంత్, వరుణ్, కౌశిక్‌రెడ్డి వారించారు. తాము ఎవరమో తెలుసా? అంటూ ప్రశ్నించారు. తలుచుకుంటే ఎవరి పోస్టు ఉండదంటూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. పోలీసులను పక్కకు తోసి పారిపోయేందుకు ప్రయత్నించగా ట్రాఫిక్ పోలీసులు శాంతిభద్రతల విభాగానికి సమాచారం ఇచ్చారు. జూబ్లీహిల్స్ పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వారంతా న్యాయవాదులని తేలింది. కారును సీజ్ చేసి నలుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

యువకుడి అదృశ్యం

ఖైరతాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సభ్యులతో గొడవపడి ఓ యువకుడు కనిపించకుండా పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ గాంధీనగర్‌కు చెందిన చెన్నబోయిన శశాంక్ (30) గత నెల 30న ఇంట్లో గొడవ పడి వెళ్లిపోయాడు. నాలుగు రోజుల నుంచి ఫోన్‌కు స్పందించకపోవడంతో తల్లి ప్రేమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

కూకట్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ శ్మశానవాటికలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో రూ.50 లక్షలతో జరుగుతున్న శ్మశానవాటిక సుందరీకరణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎడ్ల సదానంద్, ఎడ్ల ప్రభాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విజ్ఞానజ్యోతి కళాశాల పట్టాభిషేక వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, అతిథులు

నిజాయితీ, నేర్చుకునే మనస్సుతో ముందుకు సాగాలి

● ఐబీబీ ఆఫ్ ఇండియా మాజీ సీఈఓ వెంకట్ చంగవల్లి

నిజాంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వృత్తిపరమైన జీవితంలోకి అడుగు పెడుతున్నప్పుడు నిజాయితీ, అనుభూతి, నేర్చుకునే మనస్సుతో ముందుకు సాగుతూ సమస్యలను పరిష్కరించాలని ఐబీబీ ఆఫ్ ఇండియా మాజీ సీఈఓ వెంకట్ చంగవల్లి అన్నారు. శనివారం బాచుపల్లిలోని వీఎన్ఆర్ వీజేఐఎం కళాశాలలో 31వ పట్టాభిషేక వేడుక జరిగింది. ఈ వేడుకల్లో 239 మంది విద్యార్థులకు మేనేజ్‌మెంట్ డిప్లొమాలు, పతకాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్ చంగవల్లి మాట్లాడుతూ, మీ హోదా, లేదా సంపాదన కాదు, ప్రపంచానికి మీరు అందించే విలువే నిజమైన విజయాన్ని నిర్ణయిస్తుంద న్నారు. సమావేశంలో విజ్ఞానజ్యోతి అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్. మల్లారెడ్డి

ప్రజల్లో దేశభక్తిని నింపిన 'వందేమాతరం'

● డాక్టర్ ఎస్ మల్లారెడ్డి

దుండిగల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం, సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో యూనిటీ మార్చ్ నిర్వహించారు. అనంతరం మల్లంపేట ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ, బకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం ప్రజల్లో దేశభక్తిని నింపి, స్వాతంత్ర్య ఉద్యమ చైతన్యాన్ని రగిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, అతీష్ బాబు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహిస్తున్న దృశ్యం

లక్కీడ్రా ద్వారా షాపుల కేటాయింపు

దుండిగల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆరు షాపులను శనివారం లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో ముందుగా కమిషనర్ ఎన్‌వీ నాయక్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చట్టంలోని నియమ, నిబంధనలకు లోబడి మూడేళ్ల లీజుకు ఇస్తున్నట్టు తెలిపారు. అనంతరం లక్కీ డ్రా నిర్వహించారు. డ్రాలో మొత్తం 61 మంది పాల్గొన్నారు. మొదటి షాపు తప్పట్ల భాస్కర్, 2వ షాపు గూడ వెంకటేష్, 3వ షాపు లీలావతి, 4వ షాపు పుప్పాల సందీప్, 5వ షాపు మాయా ప్రియాంక , 6వ షాపు మద్దెల గీతయ్యగౌడ్ ఈ లక్కీ డ్రాలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి వి. నగేష్‌బాబు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న జితేందర్‌రెడ్డి

చదువుకున్న పాఠశాలకే అతిథిగా రావడం ఆనందంగా ఉంది

●లెఫ్టినెంట్ జితేందర్ రెడ్డి

నిజాంపేట,నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తాను చదువుకున్న పాఠశాలకే అతిథిగా రావడంతో ఎంతో ఆనందంగా ఉందని నౌకాదళం లెఫ్టినెంట్ జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం బాచుపల్లి వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉల్లాస ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దుర్గాకుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవేణి, అబ్రహం, కనకరాజు, నందకిషోర్‌లు జితేందర్ రెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పాదయాత్రలో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

సుభాష్‌నగర్ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలి

జీడిమెట్ల,నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్‌లోని సమస్యలను తక్షణం పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శివాజీ, రాజేష్, భద్రయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

గుడ్డు అధరహో!

● ఇప్పటికే తారస్థాయికి కూరగాయల ధరలు
● ప్రస్తుతం 'కొండెక్కిన కోడిగుడ్డు'
● పెరిగిన ధరలతో పేదలు లబోదిబో .
● నియంత్రించాలని ప్రభుత్వానికి వేడుకోలు





పేట్‌బషీరాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తార స్థాయికి చేరిన కూరగాయల ధరలతో అల్లాడుతున్న సామాన్యుడికి రోజు రోజుకు పెరుగుతున్న గుడ్డు ధర కూడా దడ పుట్టిస్తోంది. రైతు బజార్ ధరల ప్రకారం చూసినా ప్రస్తుతం కూరగాయల్లో క్యారెట్ కిలో రూ. 60, దొండ 45, చిక్కుడు 60, గోరు చిక్కుడు 55, వంకాయ 35, బెండ 55, కాకర 50, బీర 45, టమోటా 43 పలుకుతోంది. ఇక సూపర్‌మార్కెట్లు, తోపుడుబండ్లు, కూరగాయల దుకాణాల్లో వీటిలో కొన్ని కూరగాయలను కిలో రూ. 80కి విక్రయిస్తున్నారు.

దడ పుట్టిస్తున్న గుడ్డు..

కూరగాయల ధరలు అధికంగా ఉండటంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు కోడి గుడ్డు కూర వండుకొని సరిపెట్టుకొనేవారు. నెల క్రితం వరకు ట్రే (30) కోడి గుడ్ల ధర రూ. 150- 170 వరకు ఉండేది. ప్రస్తుతం ట్రే గుడ్ల ధర రూ. 200 పైనే పలుకుతోంది. విడిగా 12 గుడ్లను రూ.85కు విక్రయిస్తున్నారు. అంటే ఒక గుడ్డు ధర రూ. 7 పైచిలుకు పడుతోంది. పెరిగిన కూరగాయల ధరలతో తీవ్ర ఇబ్బంది పడుతున్న సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలు భారీగా పెరిగిన కోడి గుడ్డు ధరతో ఏమీ తినేటట్టు.. కొనేటట్టు లేదని వాపోతున్నారు. కార్తీక మాసం ముగిసిన నేపథ్యంలో గుడ్ల వినియోగం పెరిగే అవకాశం ఉండటంతో ధర మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. కొన్ని నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గించామని కేంద్ర ప్రభుత్వం చెప్పినా, సామాన్యుడి భోజనం, బ్రేక్ ఫాస్ట్‌లో కోడి గుడ్డు, కూరగాయలు మాయమయ్యేలా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కోడి గుడ్డు, కూరగాయాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పేద, మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు.

పెరిగిన ధరలు తగ్గించాలి

మార్కెట్లో అన్ని వస్తువుల ధరలు మండిపోతున్నాయి. ఇప్పటికే కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతుండగా, ఇప్పుడు కోడిగుడ్ల ధర కూడా పెరిగిపోయింది. ప్రస్తుతం వచ్చే మావారి జీతంతో పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయి, నిత్యావసరాలకు ఖర్చు చేస్తున్నాం. పెరిగిన ధరలతో పట్టణంలో బతకడం కష్టతరంగా ఉంది. ప్రభుత్వం ఆలోచన చేసి మార్కెట్లలో ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

\- శ్రీదేవి, కొంపల్లి

ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తా: కూన

షాపూర్‌నగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు కూన శ్రీశైలంగౌడ్‌ను శనివారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న శ్రీశైలంగౌడ్

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

హైదర్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని నర్సాపురానికి చెందిన వెంకట సత్యనారాయణ కుమారుడు తేజేంద్ర ఫణికుమార్ (26) కొండాపూర్‌లోని ఆనంద్‌నగర్ కాలనీలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శనివారం తేజేంద్ర తన స్నేహితుడు జానకిరామ్‌తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూకి వచ్చి తిరిగి కొండాపూర్ వెళ్తుండగా బైక్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న తేజేంద్ర ఫణికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా జానకిరామ్ కాలికి గాయమైంది. వారిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తేజేంద్ర శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.


తేజేంద్ర ఫణికుమార్ (ఫైల్)

పేద మహిళకు ఆర్థిక సాయం

గాజులరామారం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు కేహెచ్‌ఆర్ సేవా సమితి ఆర్థిక సాయం అందజేసింది. గాజులరామారం డివిజన్ పీపీనగర్‌లో నివాసముంటున్న చామకూర అశోక్‌రెడ్డి భార్య సుజాత మూడు రోజులు గా మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన విషయం తెలుసుకున్న కేహెచ్‌ఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో పల్లి నరేష్‌కుమార్ రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహా యం అందజేసి సేవా హృదయాన్ని చాటుకున్నారు.ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.


బాధితురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న నరేష్‌రెడ్డి

విద్యార్థులకు విలువలు నేర్పేది గురువులే

● మంత్రి పొన్నం ప్రభాకర్

రాయదుర్గం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఎడ్యుకేటర్స్ ది ఆర్కిటెక్చర్స్ ఆఫ్ ఫ్యూచర్ జనరేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విలువలను నిర్మించడంలో, మానసిక బలాన్ని పెంపొందించడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో సహకారం అభినందనీయమన్నారు. బ్రహ్మకుమారీస్ మృత్యుంజయ్ భాయిజీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతియుతమైన వ్యక్తులను తీర్చిదిద్దేది గురువులేనన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి వర్సిటీ ఛాన్స్‌లర్ ప్రొ.డీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీఐటీ

షాపూర్‌నగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కుత్బుల్లాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి గాజులరామారం చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే కార్మిక సంఘాలన్నీ ఏకమై కేంద్ర ప్రభుత్వంపై తిరగబడతాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శ్రీనివాస్, వీరేష్, దుర్గానాయక్, తిమ్మప్ప, మల్లారెడ్డి, శ్రీశైలంయాదవ్, రెడ్డి రమేష్ పాల్గొన్నారు.



షాపూర్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు


భగత్‌సింగ్‌నగర్‌లో రోడ్డుపై పేరుకుపోయిన వ్యర్థాలు


అంబేద్కర్‌నగర్‌లో రోడ్డుపై పడేసిన చెట్టు కొమ్మలు

రోడ్లపై వ్యర్థాలతో ప్రజలకు అగచాట్లు

కుత్బుల్లాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి: కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదా రులపై వ్యర్థాలు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే ఇరుకైన రోడ్లపై వ్యర్థాలు పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఆ మార్గంలో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా భగత్‌సింగ్‌నగర్‌లోని రెడ్డి చికెన్ సెంటర్ వెనుక రోడ్డులో భారీ గుంత ఉంది. పక్కనే వ్యర్థాలను డంపింగ్ చేశారు. కుత్బు ల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న భారీ చెట్టును కొట్టి వేయించి కొమ్మలను రోడ్డుపైనే వదిలేశారు. అదే విధంగా షాపూర్‌నగర్‌లోని శుభం బాంకెట్ హాల్ రోడ్డు బస్టాండ్ వద్ద బారికేడ్ల వద్ద ఏకంగా ఐదు ఫీట్ల ఎత్తులో పిచ్చి మొక్కలు పెరగడం, వాటి పక్కన మట్టి పేరుకుపోవడంతో వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలకు గురయ్యే అవకావముందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. వ్యర్థాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని సంబంధిత అధికారులను వారు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ బస్టాండ్ వద్ద బారికేడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు


స్వామివారిని దర్శించుకుంటున్న భరత్‌సింహారెడ్డి

ఘనంగా అయ్యప్ప పడిపూజ

పేట్‌బషీరాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ రుక్మిణి ఎస్టేట్‌లో శనివారం గురుస్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పాటలు, శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పడిపూజలో స్థానికులతో పాటు చుట్టు పక్కల కాలనీల ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


మందులు పంపిణీ చేస్తున్న కిషోర్‌రెడ్డి తదితరులు

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

● కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి

దుండిగల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఉచిత వైద్యశిబిరాల వల్ల ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ మహదూర్‌పల్లిలోని డబుల్ బెడ్రూమ్ సముదాయంలో శనివారం బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆస్పత్రి వైద్య బృందం ఉచిత వైద్యశిబిరం నిర్వహించింది. శిబిరానికి బొంగునూరి కిషోర్‌రెడ్డి హాజరై మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బండ నర్సింహ, కావలి గణేష్, సాదు యాదవ్, నర్సింహరావు, రంగయ్య, రచ్చనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

జగద్గిరిగుట్టలో ఉచిత వైద్య శిబిరం

జీడిమెట్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైష్ణవి టెక్నో పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుండె, కంటి, దంత, గైనకాలజీ సంబంధ సమస్యలకు వైద్యసేవలందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.ఆంజనేయులు, పాషా, బాలరాజు పాల్గొన్నారు.

పద్మానగర్ ఫేజ్-2లో వీధి కుక్కల బెడద



పద్మానగర్ ఫేజ్-2 రావూస్ స్కూల్ రోడ్డులో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రి సమయంలో రోడ్డుపై తిష్ట వేసి అటుగా వచ్చే వారి వెంటపడి దాడి చేసేందుకు యత్నిస్తున్నాయి. సంబంధిత అధికారులు వీధి కుక్కలను కాలనీలో తిరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - కుత్బుల్లాపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి)

పరామర్శ

జీడిమెట్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సూరారం కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు డేవిడ్‌రాజు ఇటీవల ప్రమాదవశాత్తు ఇంట్లో జారి పడ్డాడు. కాలు, చేయికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ప్రస్తుతం ఇంట్లో కోలుకుంటున్నాడు. డేవిడ్ రాజును శనివారం మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కార్పొరేషన్ చెర్మన్ మన్నె రాజు పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట నాయకుడె గుబ్బల లక్ష్మీనారాయణ ఉన్నారు.

